విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 05, మార్చి 2023

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను ప్రభుత్వం అగౌరవపరుస్తోంది

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర - నంద్యాల : రాజ్యాంగం కల్పించిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం బెదిరింపు, కక్కుర్తి రాజకీయాలతో అగౌరవపరుస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి, జగన్ కు గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం రాజకీయ, ఆర్థిక బలంతో అధికారదర్పంతో తన అభ్యర్థులను గెలిపించుకునేందుకు వైకాపా తీవ్రంగా ప్రయత్నిస్తుందని, దీన్ని విద్యావంతులైన ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు అధికార పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించి తమ సత్తా చాటాలన్నారు. రాజ్యాంగబద్ధంగా కల్పించిన గవర్నర్ కోటాలోని ఎమ్మెల్సీలను కూడా వీరు మంత్రుల పిఎలకు, తమ తాబేదార్లకు అంటగట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పాలకపక్ష అభ్యర్థులతో వైకాపా ఎంపీలతో సమావేశం నిర్వహించి ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఒక ఉన్నతాధికారి హెూదాలో ఉన్న ఆర్జేడి టీచర్లను బెదిరించి, అధికారిక సమావేశాల పేరిట వారిని ఓట్లడగడం వైకాపా పాలనకు అద్దం పడుతుందని విమర్శించారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా సాధారణ ఎన్నికల్లా నిర్వహిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న అధికార పార్టీ అభ్యర్థులపై ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ నందికొట్కూరు ప్రాంతంలో ప్రైవేట్ టీచర్లకు ఐదువేల రూపాయలిస్తూ ప్రలోభ పెడుతున్నారని, అలాగే నంద్యాల జిల్లా కలెక్టర్ అఫీషియల్ ఫేస్ బుక్ లో ఎమ్మెల్యే శిల్పా రవి ప్రైవేటు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించడాన్ని ఎలా పెడతారని మండిపడ్డారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

ప్రజానాట్యమండలి జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : కళ కల కోసం కాదు, కళ ప్రజల కోసం అని నిత్యం ప్రజల కోసం, ప్రజాచైతన్యం నిరంతరం ప్రజల్లో ఉండి నిరుపేదల పక్షాన నిలబడి కళాకారుల హక్కులను కాపాడుతూ కళాకారుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ప్రజానాట్యమండలి జాతీయ మహాసభలు ఈనెల 18 నుండి 21 వరకు జార్కండ్ రాష్ట్రము రాంచి నగరంలో జరుగు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, మోట రాముడు, భాస్కర్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాసు, శివయ్య కళాకారులు గోకారి, దప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అహెూబిలేసున్ని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలం లక్ష్మీ నరసింహ

స్వామిని హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఎగువ, దిగువ అహెూబిల క్షేత్రాలలో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి దర్శనానికి వచ్చిన సందర్భంగా ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తిని ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం అహెూబిలం మఠం 46వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ ఆశీస్సులు పొందారు. హైకోర్టు న్యాయమూర్తి అహెూబిలం క్షేత్రం దర్శనానికి వచ్చిన సందర్భంగా ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, కార్యదర్శి గోపాల్ రెడ్డి, ఏపీపీ సోమశేఖర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు శ్రీనాథ్ రెడ్డి, శివరామిరెడ్డి ,నీలకంతేశ్వరం, జనార్ధన్ శెట్టి లు లక్ష్మీ నరసింహ స్వామి మెమొంటోను అందజేసి సత్కరించారు. హైకోర్టు న్యాయమూర్తి వెంట జూనియర్ సివిల్ జడ్జి శైలజ, తహసిల్దార్ హరినాధరావు, ఆర్ ఐ చంద్రశేఖరయ్య, డీఎస్పీ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: నంద్యాల మండల పరిధిలోని చాబోలు గ్రామ సచివాలయాన్ని మండల అభివృద్ధి అధికారి గుర్రాల.భాస్కర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ సచివాలయంలోని ఆయా శాఖలకు చెందిన సిబ్బంది అందరూ హాజరయ్యారా లేదా అని పంచాయతీ కార్యదర్శి మల్లి.నరేంద్రను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది అధికారుల అనుమతి లేకుండా విధులకు హాజరు కాని పక్షంలో తక్షణమే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ,సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే అర్హులై ఉండి పెన్షన్స్ రాని ఉంటే వారి ఇళ్ల దగ్గరకు వెళ్లి దరఖాస్తులను స్వీకరించాలని ఆయన సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీరాములు, డిజిటల్ అసిస్టెంట్ ఓబులేసు,మద్దిలేటి తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

విశాలాంధ్ర-చాగలమర్రి : పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని ఎంఈఓ అనురాధ ఏజెన్సీ నిర్వహకులకు సూచించారు.శనివారం మండలంలోని పెద్దబోధనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించకుంటే చర్యలు తప్పవన్నారు.కార్యక్రమం లో హెచ్ఎం నాగలక్ష్మి,సిఆర్పి వెంకటనారాయణలు పాల్గొన్నారు.

పాఠశాలలకు యంత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పగద్యాల : మండలంలోని 10 ,పాఠశాలలకు 17, మంటలను ఆర్పే యంత్రాలను శనివారం పంపిణీ చేసినట్లు ఎంఈఓ సుభాన్ భాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దశగా మనబడి నాడు నేడు పనులు కింద పూర్తయిన పాఠశాలలకు మంటలను ఆర్పే యంత్రాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రాథమిక పాఠశాలకు ఒక్కొక్కటి, ప్రాథమికోన్నత పాఠశాలలకు, మరియు హై స్కూల్ లకు రెండు చొప్పున పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

మద్దిలేటయ్యలో భక్తుల వెల్లువ

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానమునకు శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.వేకువ జాము నుంచే మెట్టు పూజలు,దీపాలు వెలిగించడం, మొదలగు మొక్కలు తీర్చుకున్నారు.తద్వారా శ్రీ స్వామివారి సేవా టికెట్లు,లడ్డు ప్రసాదం,కేశఖండనం టికెట్లు, విరాళాలు మొదలగు వాటి ద్వారా రూ.5,40,437/-రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ చైర్మన్ బి.సి.రామ చంద్రుడు,ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డిలు తెలిపారు.నిబంధనలకనుగునంగా దర్శనాలు కల్పించినట్లు తెలిపారు.

ఘనంగా ప్రపంచ వైన్యప్రాణుల దినోత్సవం

విశాలాంధ్ర-నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ వేడుకలను జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత అధ్యక్షత వహించారు. జంతుశాస్త్రం విభాగం అధ్యాపకులు రామ కృష్ణయ్య మాట్లాడుతూ వన్నె ప్రాణులను, అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాలు, వన్నె ప్రాణి సంరక్షణ నిధి, అంతరించిపోతున్న జీవ జాతుల గురించి వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికై పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర - పాములపాడు : ఉపాధ్యాయ పట్టభద్రుల సమస్యలు పరిష్కారణకై పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఉపాధ్యాయులను కోరారు, శనివారం మండల కేంద్రమైన పసుకోడులో మోడల్ స్కూల్ , కస్తూరిబా పాఠశాలలో ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి అధికార, ధన బలాన్ని ఉపయోగిస్తున్నారు. గతంలో ఉపాధ్యాయుల సమస్యలు తీరుస్తానని, పీఆర్సీ రద్దు చేస్తానని మెగా డీఎస్సీ తో ఉపాధ్యాయులను నియమిస్తానని డిఏలు పెంచుతానని అడ్డుగోళ్ల హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడంలో ఘోరంగా విఫలంమైంది, ఉపాధ్యాయులు తమ సమస్యల కోసం పోరాటం చేస్తే కేసులు పెడితూ సంఘాలను రద్దు చేస్తూ జీవితాలను సకాలంలో ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన తెలిపారు, ఇలాంటి ముఖ్యమంత్రి కి బుద్ధి చెప్పాలంటే ఉపాధ్యాయ పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళితూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పిడిఎఫ్ మరియు ఉపాధ్యాయ సంఘాలు బలపరుస్తున్న ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కోతుల నాగరాజును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు, ఈ ప్రచారంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రంగనాయుడు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రఘురామమూర్తి, ఎస్టియు జిల్లా నాయకులు రత్నం, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-డోన్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడియఫ్ అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ నాయకులు అన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోతుల నాగరాజు,కత్తి నరసింహారెడ్డి ప్రథమ ప్రధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం డోన్ పట్టణంలో కొండపేటలో ప్రభుత్వసచివాలయం దగ్గర ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బి.నారాయణ, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాముడు, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు ప్రభాకర్ ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ ,మహిళా సమైక్య నాయకురాలు లక్ష్మీదేవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్, చేతి వృత్తిదారుల జిల్లా నాయకులు రామ్మోహన్, ఏ ఐ టి యుసి నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్, మనోజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్, రైతు సంఘం జిల్లా కో- కన్వీనర్ జి సోమన్న, ఇన్సఫ్ కమిటీ నాయకులు భాష ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో ఓటర్స్ ను కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది.

విశాలాంధ్ర-రుద్రవరం : ఉద్యోగుల ,నిరుద్యోగుల, ప్రజా సమస్యలపై మండలిలో గళం విప్పే ఉద్యమకారులైన పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ ,సిపిఎం నాయకులు ఓటర్లను కోరారు. శనివారం ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రం లోని ఓటర్లను కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు ను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా రైతు సంఘం నాయకులు రామచంద్రుడు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్, సిపిఎం నాయకులు శంకర్ ఓటర్లను కోరారు. వీరి వెంట పలువురు ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.

ఏపిలో అరాచక పాలన సాగుతుంది

- వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న సీఎం
- డీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు జే లక్ష్మీ నరసింహయాదవ్

విశాలాంధ్ర - నంద్యాల : ఏపీలో వైసిపీ అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోతున్నాయని, రాష్టంలో అరాచక పాలన సాగుతుందని నంద్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జె. లక్ష్మి నరసింహ విమర్శించారు. శనివారం నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నందు పార్టీ సర్వసభ్య సమావేశానికు ముఖ్య అతిథిగా జిల్లా డీసీసీ అధ్యక్షుడు జే. లక్ష్మీ నరసింహ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో గత మూడున్నర ఏళ్లుగా చీకటి పాలన సాగుతోందని చరిత్రలో ఇంతటి నియంతృత్వ, ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదన్నారు. ఈ ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల విశ్వాసం, వ్యవస్థ పట్ల గౌరవం లేదన్నారు. బడుగు బలహీన వర్గాలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకులో చూసే నీచాతినీచమైన పాలన సాగుతోందన్నారు.అధికారం ఒకరిద్దరి చేతుల్లోనే కేంద్రీకృతం అయిందని మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా ఉంటున్నారని విమర్శించారు.

పోతుల నాగరాజును గెలిపించండి

ప్రజాస్వామ్యం రాజ్యాంగ పరిషత్ ప్రజ్వరిల్లాలంటే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి

ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షుడు దాసరి చింతాలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గంధం మల్లేశ్వర రెడ్డి, షేక్ అబ్దుల్లా , పిసిసి మెంబర్ యస్ ఎండి ఫరూక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సికందర్ భట్, బీసీ సెల్ చైర్మన్ సంపంగి రామకృష్ణ, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షంసుల్ హక్ , పిసిసి కో ఆప్షన్ సభ్యులు షేక్ ఆసర్ ఇస్మాయిల్, జిల్లా ట్రెజరీ సభ్యులు ప్రసాద్, ఉయ్యాలవాడ మండల అధ్యక్షుడు ఇంటి వెంకట సుబ్బయ్య, సిరివెళ్ల మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ, సేవాదళ్ నాయకురాలు జయలక్ష్మి, నాయకులు మస్తాన్, ఆళ్లగడ్డ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంజీవ కుమార్, చాబోలు సలాం, మహానంది మండల అధ్యక్షుడు కే ఎల్ ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర -బనగానపల్లి : కర్నూలు జిల్లా కోడుమూరు మండలం విశాలాంధ్ర దినపత్రిక విలేకరి సతీష్ కుమార్ పై దాడి చేసిన నిందితుడు బలరాంను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీయుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శనివారం బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయం వద్ద డోన్ ఆర్డీవో వెంకటరెడ్డికి, తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందచేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే బనగానపల్లె శాఖ కార్యనిర్వాహక సభ్యులు రామదాసు రెడ్డి (వార్త ఆర్సీ ఇంచార్జి) మదార్ (99టీవీ), హరికృష్ణారెడ్డి (విశాలాంధ్ర) యు.రాజశేఖర్ (గ్రామీణ వార్త),సుబ్బయ్య (వార్త రూరల్) ,రఘురామిరెడ్డి (ఆంధ్రప్రభ రూరల్)వెంకటరాముడు (ఈనాడు), వెంకటేశ్వర్లు (ఆంధ్ర జ్యోతి), మదన్ న్యూస్ ఛానల్ మదన్, షాశావాలి (స్వతంత్ర),మధు (నెనుసైతం), టీవీటీవీ55 సయ్యద్,10 టీవీ శ్రీకాంత్ , కిరణ్ (నవనంది) , పీఎం9 బాషా,జానకిరామ్(కిసాన్ మీడియా) వెంకట్రామిరెడ్డి , ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విప్రో కంపెనీలో ఉద్యోగాలు

విశాలాంధ్ర - నంద్యాల : నేషనల్ డిగ్రీ కళాశాల నుండి 45 మంది తృతీయ

సంవత్సరం విద్యార్థులు ప్రముఖ బహుళజాతి సంస్థ విప్రో కంపెనీలో ఉద్యోగాలు సాధించినట్లు నేషనల్ విద్యాసంస్థల అధినేత డా.యస్.ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను అభినందించిన ఆయన మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరంలో తమ కళాశాలలో 5వ సెమిస్టర్ డిగ్రీ చదువుతున్న బిసిఏ, బియస్.సి.(కంప్యూటర్ సైన్స్) విద్యార్థులు విప్రో కంపెనీ ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో వివిధ దశలను దాటి 45 మంది విప్రో నుండి ప్రోగ్రామర్ ట్రైనీలుగా నియమకపత్రాలను పొందినట్లు తెలిపారు. వీరు విప్రో కంపెనీలో ఉద్యోగంతో పాటు బిట్స్ పిలాని నుండి నాలుగు సంవత్సరాలు ఎం.టెక్. కోర్సును ఉచితంగా విప్రో సౌజన్యంతో పూర్తి చేసే అద్భుత అవకాశం కల్పించబడుతుందని, గత కొన్ని సంవత్సరాలుగా వివిధ బహుళ జాతి సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలయందు తమ కళాశాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు సాధించి, తమ కళాశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేయడం జరిగిందన్నారు. త్వరలో వారందరూ కూడా ఉద్యోగాలకు ఎంపికవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.వేణుగోపాల్, ప్లేస్ మెంట్ అధికారి సాయికుమార్ లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I PANYAM VIJAYA BHASKARA REDDY (old name) S/o SATYANARAYANA REDDY PANYAM , H. No. 28-848-E4, NGOs colony, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name PANYAM VIJAYA BHASKARA REDDY (old name) TO PANYAM VIJAYA BHASKAR REDDY (new name) and known as PANYAM VIJAYA BHASKAR REDDY

ఓటర్ స్లిప్పులు అందజేత

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్ లను ఉయ్యాలవాడలో పట్టభద్రుల ఓటర్లకు తహశీల్దార్ రవికుమార్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పట్టభద్రుల ఓటర్లు 687 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 21 మంది ఉన్నారన్నారు. ఈనెల 13న ఎన్నికలు జరుగుతాయని, వీరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఎన్నికల ఏజెంట్లు గంట ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటస్వామి ఉన్నారు.

బైపాస్ కొరకు రైతులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర -బనగానపల్లి :రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్ రెడ్డి, బనగానపల్లె తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణ, భానుముక్కల,మిట్టపల్లె గ్రామాలకు సంబంధించిన రైతులతో బైపాస్ రోడ్డు గురించి సమీక్ష సమావేశం ఎండిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఆర్డిఓ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె బైపాస్ రోడ్డు కొరకు పొలం కోల్పోతున్న రైతులకు ఒక ఎకరాకు నష్టపరిహారంగా11,00,000 నష్టపరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. అలాగే రైతులు నష్టపరిహారం మరింత అడగగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఆర్ ఐ రాఘవేంద్ర, బనగానపల్లె సర్వేర్ గీత గాయత్రి, రైతులు పాల్గొన్నారు.

సిబ్బంది సమయ పాలన పాటించాలి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల సచివాలయ ఉద్యోగులు,సిబ్బంది, సమయపాలన పాటించాలని తాసిల్దార్ షేక్ మొహిద్దిన్ సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూతమ పరిధిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి విధి నిర్వహణలో అందుబాటులో ఉండాలన్నారు. సచివాలయాలకు వచ్చే సిబ్బంది బయో మెట్రిక్ లేద ఫేస్ యాప్ లను ఉపయోగించుకోవాలన్నారు.సచివాలయ సిబ్బంది పనితీరు గురించి జిల్లా స్థాయి అధికారులు ఆన్ లైన్ లో నిత్యం నిఘా పెట్టారని,విధి నిర్వహణలో అలసత్వం వహించి ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు.

వేరు శనగలో పొలంబడి

విశాలాంధ్ర -అవుకు : అవుకు మండలం కొండమ నాయుని పల్లె గ్రామంలో



వేరు శనగ పంటలో పొలం బడి కార్యక్రమాన్ని శనివారం మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరు శనగ పంట లో నాణ్యమైన దిగుబడులు పొందుటకు పంట సాగులో సేంద్రియ , ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని పురుగు మందుల వాడకం తగ్గించి సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని అన్నారు. దీని వలన పర్యావరణమును రక్షించటమే కాకుండా మిత్ర పురుగులను కూడా సంరక్షించగలమని తెలిపారు.రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు,వానపాముల ఎరువు ల ద్వారా భూసారం పెరగడమేగాక నాణ్యమైన అధిక దిగుబడులు పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు శారద మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

వైభవంగా కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ :ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహెూబిలంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం రాత్రి

ఎగువ అహెూబిలంలో జ్వాల నరసింహ స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం కడు రమణీయంగా జరిగింది. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు అర్చకులు లక్ష్మీ నరసింహ చార్యులు పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఎదుర్కోల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపానికి తీసుకెళ్లి అక్కడ సాంప్రదాయం ప్రకారం కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి అహెూబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి హాజరై నూతన కళ్యాణ మూర్తుల పాదాల చెంత ముత్యాల తలంబ్రాలు పోశారు. దిగువ అహెూబిలంలో.....ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహెూబిలంలో ప్రహ్లాద వరద స్వామి వేణుగోపాలస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ చూర్ణభిషేకం నిర్వహించారు. రాత్రి ఉత్సవమూర్తి ప్రహ్లాద వరద స్వామిని పొన్న చెట్టు వాహనంపై ఆశీనులను చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. మొత్తం 350 మంది పోలీసు సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆలయ జీర్ణోద్ధారణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలోని సుద్దమల్ల గ్రామంలో లక్ష్మీ నరసింహ కంబగిరి స్వామి ఆలయ ఆవరణలో లక్ష్మీదేవి అమ్మవారి ఆలయ జీర్ణోదారణ కార్యక్రమంలో భాగంగా మహా సంప్రోక్షణ హెూమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని ఆర్.జంబులదిన్నె, ఉయ్యాలవాడ అభయాంజనేయ స్వామి ఆలయాల్లో శని త్రయోదశి పురస్కరించుకొని అభిషేకాలు, కుంకుమార్చన, ఆకుపూజ, నవగ్రహ పూజలు చేసి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు కమలేశ్ శర్మ, లక్ష్మణస్వామి, భాస్కర్ శర్మలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 05,మార్చి 2023

వైసీపీ ప్రభుత్వం పై రాష్ట్ర ప్రజలు విసిగిపోయారు

విశాలాంధ్ర - చిప్పగిరి: ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వం పై విసిగి చెంది సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వస్తాయో సీఎం జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని కుందన గుర్తి గ్రామం నందు నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథులుగా ఆలూరు టిడిపి ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ హాజరై చౌడేశ్వరి దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలపై దౌర్జన్యాలు ఎక్కువైపోయాయి అన్నారు. గ్రామాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రజలను గాలికి వదిలేసింది అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం మద్దతుదారులైన భూమి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుందన గుర్తి గ్రామ సర్పంచ్ పురుషోత్తం, తాలూకా తెలుగు మహిళ అధ్యక్షురాలు కుందన గుర్తి శ్రీలక్ష్మి , టిడిపి మండల కన్వీనర్ షేక్షావలి, మండల టిడిపి ఉపాధ్యక్షులు కోనంకి సతీష్, టిడిపి తాలూకా యువ నాయకులు రఘు ప్రసాద్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ నగర డోన కిష్టప్ప, చిప్పగిరి మాజీ జడ్పిటిసి సభ్యులు మీనాక్షి నాయుడు, సీనియర్ నాయకులు రామదుర్గం తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-గూడూరు: కోడుమూరు మండల విలేకరి సతీష్ కుమార్ పై దాడి చేసిన నిందితుడు బలరాంను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీయుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో గూడూరు మండల జర్నలిస్టులు శనివారం గూడూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి రెవెన్యూ సిబ్బంది కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం ప్రజల సమస్యలపై వార్తలు రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏపీడబ్ల్యూజే మండల అధ్యక్షులు ఉరుకుందు నియోజకవర్గం సహాయ కార్యదర్శి కిరణ్ కుమార్ సెక్రటరీ లక్ష్మన్న కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

వెల్దుర్తి : కోడుమూరు మండలం విశాలాంధ్ర దినపత్రిక విలేకరి సతీష్ కుమార్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. మీడియా ఎలక్ట్రానిక్ మీడియా భవిష్యత్తులో ఇటువంటి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చట్టం తీసుకురావాలని శనివారం తాసిల్దార్ కార్యాలయంలో లోని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ కలాం కి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కోడుమూరు : విలేఖరి సతీష్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వీరశైవ ఐక్య వేదిక నాయకులు నాయకులు ఏజీ మల్లికార్జుప్ప,యస్ వి శివరాజు, చంద్రశేఖరప్ప,శెట్టి వీరశేఖరప్పలు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం కొడుమూరు చేరుకున్న వారు స్థానిక విశాలాంధ్ర విలేఖరి శెట్టి సతీష్ కుమార్ నివాసానికి వెళ్లి ఆయనను కలిసి జరిగిన సంఘటనపై విచారించి, పరామర్శించారు. వీరశైవ ఐక్యవేదిక నాయకులు ఏజీ మల్లికార్జుప్ప,యస్ శివరాజు,చంద్రశేఖరప్ప,శెట్టి వీరశేఖరప్పలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరమునకు విశేష స్పందన

విశాలాంధ్ర-చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండల జడ్పిటిసి సభ్యులు విరుపాక్షి జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రమైన చిప్పగిరిలోని చెన్నకేశవ స్వామి దేవాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. శనివారం గుంటకల్ పట్టణానికి చెందిన ఫిజియోథెరపీ డాక్టర్ల చేత ఉచిత వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. అనంతరం చిప్పగిరి జెడ్పిటిసి సభ్యులు వీరుపాక్షి స్వగృహమునందు జన్మదినం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల నుండి తరలివచ్చి జడ్పిటిసి సభ్యులు వీరపాక్షి కి శాలవాలు పూల మాలలతో సత్కరించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వాల్మీకి పోరాట సమితి కార్యదర్శి మొలగవల్లి రామాంజనేయులు, మాజీ మండల వైసీపీ కన్వీనర్ ఓబులేసు, మండల వాల్మీకి పోరాట సమితి అధ్యక్షులు లోక్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

చట్టాల పట్ల అవగాహన అవసరం

విశాలాంధ్ర- హొళగుంద : మండలంలోని నేరణికి తండాలో సర్పంచ్ పారుబాయి అధ్యక్షతనలో ముందస్తు మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆలూర్ జె ఎఫ్ ఎం సి న్యాయమూర్తి తరుణి మాట్లాడుతూ మహిళలు చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మహిళలు పట్ల ప్రజలు చిన్నచూపు చూడకుండా అన్ని రంగాలో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు జరగకుండా చట్టంతో వారివి శిక్షిస్తామని స్పష్టం చేశారు. మహిళలకు ఏ సమస్యలు వచ్చినా న్యాయశాఖ పరంగా అందంగా ఉంటామని అన్నారు. సదస్సులో సర్పంచ్ పారుబాయి ఎంపీటీసీ సభ్యురాలు సంధ్య వాయి ఎస్ఐ అబ్దుల్ జహీర్ న్యాయవాదులు వాయిచోత్తమరావు పోలీసులు పెద్దన్న శిక్షావలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తండ్రి మరణంతో అనాధలుగా మారిన పిల్లలు

విశాలాంధ్ర- హొళగుంద : మండలంలోని సులువాయి గ్రామానికి చెందిన ఏరుకుల తిమ్మప్ప గత నాలుగు రోజుల క్రితం తన స్వగ్రామానికి వస్తుండగా కొందరు మద్యం సేవించి అతివేగంగా వచ్చి వాహనాన్ని ఢీకొట్టడంతో తిమ్మప్ప అక్కడికక్కడే మృతి చెందాడని తిమ్మప్ప అత్త వీరమ్మ మీనాక్షి భార్య సుశీల శనివారం పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. కొందరు మద్యంపూటుగా సేవించి అతివేగంగా వాహనాన్ని నడిపి బలంగా ఢీ కొట్టడం వల్లే తిమ్మప్ప మృతి చెందినట్లు మండల ఎరుకల హక్కుల పోరాట సంఘం నాయకులు గాదలింగప్ప తిప్పేసి వాపోయారు తండ్రి మరణం పట్ల భార్య సుశీల, పిల్లలు నందిని, శివరాజ్ ,ఉలిగమ్మ, సునీత ,అనాథులుగా మిగిలారని ఆవేదన చెందారు కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి కుటుంబానికి పోలీసు అధికారులు ఆదుకోవాలని లేకపోతే మండలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ప్రణాళికబద్దంగా చదవాలి

విశాలాంధ్ర-దేవనకొండ : పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివితే అనకున్న ఉత్తీర్ణత సాధ్యమని జిల్లా ఎపిసి డాక్టర్ వేణుగోపాల్ అన్నారు.శనివారం స్తానిక జెడ్పీ పాఠశాల ,కస్తూరిభా పాఠశాలలో

విద్యార్థులతో ప్రేరణ కలిగించేందుకు అవగహాన కార్యక్రమంలో నిర్వహించారు.30 రోజులలో విద్యార్థులు ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యం సాదించవచ్చన్నారు.1986 బాలికార్మిక నిర్మూలన, 2006 బాల్యవివాహాల నిర్మూలన చట్టాల గురించి విద్యార్థినీ,విద్యార్ధులకు తేలియజేశారు.విద్యార్థులు ఆందోళన పడకుండా మానసిక ప్రశాంతతో ఉంటే ఏదైన సాదించగలరన్నారు.ఎమ్మీఈఓ రంగస్వామి ,హెచ్ఎం సుభాషిని ,పిటి మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-దేవనకొండ స్థానిక గ్రామ పంచాయతి కార్యాలయంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించడం జరిగింది.మూగితాత ఉరుసు సందర్భంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు వాలీబాల్ అసోసేషన్ సభ్యులు తెలిపారు.ప్రశాంత వాతావరణంలో పోటీలు జరుపుకోవాలని జెడ్పీటీసిసభ్యులు రామకృష్ణ ,ఎస్సై భూపాలుడు తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటర్ స్లిప్పులు పంపిణీ

విశాలాంధ్ర - హొళగుంద : పశ్చిమ రాయలసీమ కడప కర్నూల్ అనంతపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 13న జరుగుతాయని తాసిల్దార్ హుస్సేన్ సాబ్ అన్నారు. హొళగుందలో శనివారం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ ఓటు హక్కు పొందిన ఓటరు బలదూర్ మహబూబ్ బాషా కు ఓటర్ షిప్పును తాసిల్దార్ అందించారు. తాసిల్దార్ హుస్సేన్ సాబ్ మాట్లాడుతూ హొళగుంద జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు వేసే వారికోసం రెండు పోలింగ్ బూట్లు ఏర్పాటు చేశామని మండలంలో 527 పట్టభద్రుల ఓటర్లు ఉండగా ఇందులో పురుష ఓటర్లు 455 మంది ఉన్నారని 72 మంది మహిళా ఓటర్లు ఉన్నారని అన్నారు అలాగే కేవలం ఉపాధ్యాయ ఓటుని 6 మందికి గాను 5 మంది పురుష ఓటర్లు ఒక్కరు మాత్రమే మహిళా ఓటర్లు ఉండాలని అన్నారు.

అక్రమ కేసు ఎత్తి వేయాలి

డిఎస్పీకి ఏపీయూడబ్ల్యూజే నేతల వినతి

విశాలాంధ్ర-కర్నూలు: కోడుమూరు విశాలాంధ్ర రిపోర్టర్ సతీష్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని కోరుతూ డిఎస్పీ మహేష్ కి వినతి పత్రం అందజేస్తున్న ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కె..నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ. ఎన్.రాజు, కోశాధికారి అంజి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధు, యూనియన్ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఉద్యమకారులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర- పత్తికొండ: ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే ఉద్యమకారులను గెలిపించుకుందామని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలుసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన ఉద్యమకారులు, కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించుకుని శాసనమండలికి పంపుదామని ఓటర్లను అభ్యర్థించారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఎన్నికల నిబంధనల ను ఉల్లంఘించి ఓటర్లను ఆకర్షించే విధంగా ఉపాధ్యాయులకు గిఫ్ట్ బాక్సులు పంపడాన్ని తప్పు పట్టారు. విజ్ఞులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు లకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, సిపిఐ నాయకులు ఎం.కే.సుంకన్న పాల్గొన్నారు.

కర్నూలు లీగల్ : కర్నూల్ నగరంలో కనిష్క హోటల్లో శనివారం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని వారు అన్నారు. ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ ఇక్కడ ఎమ్మెల్సీ వెన్నపూస రవీంద్రారెడ్డి గెలిపించుకోవడానికి ఎంతో ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం తెలియజేశారు. ప్రతిపక్ష నాయకులు రామా గోపాల్ రెడ్డి ని గెలిపించాలని ఇద్దరు కు వ్యక్తులు పడుతూ ఎవరెంతకు వారు ప్రయత్నం చేయడం సరైనది కాదని వారు విమర్శించారు. 13వ తారీకు జరగబోయే ఎన్నికల్లో మీ చుట్టూ మీ గ్రామ మీ పట్టణ మీ తాలూకా మీ జిల్లా స్థాయిలో ఉన్నటువంటి పరిచయాల పొత్తుల నాగరాజుకు వరుస సంఖ్య 27 మొదటి ప్రధానత ఇచ్చి గెలిపించాలని మనస్ఫూర్తిగా గ్రాడ్యుయేట్ ఓటర్లను రెండు చేతులెత్తి నమస్కరించి కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి మేనేజర్ నరసింహ, సిఐటిసి నాయకులు రాధాకృష్ణ, బీసీ ఎస్టీ మైనార్టీ నాయకులు శేషపాని పాల్గొన్నారు.

హొళగుంద : పశ్చిమ రాయలసీమ కడప కర్నూలు అనంతపూర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసిన పిడిఎఫ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటు సిపిఐ పార్టీ ఏఐఎస్ఎఫ్ ఏఐటీయూసీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. హొళగుంద మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలజిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం రాజ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉద్యమ నేపథ్యం కలిగిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తినరసింహ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసివేయించి అత్యధిక మెజారితో గెలిపించాల ని సిపిఐ,ఏఐఎస్ఎఫ్,ఏఐటియుసి,ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా ఎన్నికలప్రచారం చేపట్టి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజా సమస్యలు నిరుద్యోగ సమస్యలు తీరుతాయని అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిస్తేఅసెంబ్లీలో ఊరికే కూర్చోరని ప్రజా సమస్యలపై గొంతు వినిపించడమే కాక ఉద్యమ బాట పడతారని అన్నారు. ప్రతినిత్యం ఉద్యమ బాట పట్టే వామపక్షాల ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమ రాయలసీమ కడప కర్నూల్ అనంతపూర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ పొట్ట బద్రుల ఎన్నికల ప్రచారంలో ఆలూరు సిపిఐ మండల కార్యదర్శి రామాంజిని హొళగుంద సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారెప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ ,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్, ఏఐటియుసి శివ ,పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక గణేష్ నగర్ లోని హారిజాన్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవము పాఠశాల చైర్మన్ పి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవమునకు జి .పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జి.వి.యం.మోహన్ కుమార్, చిన్న పిల్లల డాక్టర్ వాసు, రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య , లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య, కరస్పాండెంట్ పి బి వి సుబ్బయ్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు తల్లిదండ్రులు వారి వారి బిజి షెడ్యూలు లో ఉన్నా చిన్న పిల్లలతో గడిపేందుకు ఎక్కువ సమయం కేటాయించుకోవాలని సూచించారు. పిల్లల మనసు అతి సున్నితమైనది, గాయపరిచే హక్కు తల్లిదండ్రులుగా మనకు లేదు అని గుర్తు చేశారు. చిన్న పిల్లలు వారి విద్యాభ్యాసాన్ని అభ్యసించుటకు తగిన వాతావరణం మనం కల్పించాలన్నారు.పిల్లలకు ఎక్కువగా సెల్ ఫోన్ ను అందుబాటులో లేకుండా నెట్ కనెక్షన్ తొలగించాలన్నారు. పిల్లలు మన గొప్ప ఆస్తి, ఈ ఆస్తిని దెబ్బ తినకుండా కాపాడుకునే బాధ్యత తల్లిదండ్రులదన్నారు.చదువును ఉపాధ్యాయులు నేర్పిస్తే సంస్కారాన్ని తల్లిదండ్రులు నేర్పించాలన్నారు.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ 2023 ..24 విద్యా సంవత్సరం నుండి హారిజన్ ప్లే స్కూల్ హారిజాన్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ గా రూపాంతరం చెందుతుందని గుర్తు చేశారు. ఇంగ్లాండ్ లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ వారి గుర్తింపుతో ఈ మార్పు జరుగుతుందన్నారు.

ఉద్యోగ అవకాశాలు ఉన్న కోర్సులనే ఎన్నుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలున్న కోర్సులను

ఎంపిక చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు బి.తాండ్రపాడు గ్రామం వద్ద ఉన్న క్రీడో పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి క్రీడో పాఠశాల కు చెందిన మాధవి లత, సావిత్రి,కార్తీక్ నాయుడు, చలం, లక్ష్మి ,శ్రావ్య ,వంశి, వెంకటరమణ,లలితా పీఠం పీఠాధిపతి మేడాసుబ్రహ్మణ్యం,తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ అధ్యక్షుడు మల్లు వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ప్రపంచంలో జరుగుతున్న అంశాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ విద్యార్థులకు రష్యా ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించిన నేపథ్యంపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు చెప్పిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందజేసి అభినందించారు.

పెంచిన ధరలను తగ్గించాలి

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: పెంచిన గ్యాస్, విద్యుత్, నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని హోటల్ అసోసియేషన్ పట్టణ కార్యదర్శి టి.వీరేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుజనిస్ ఆవకాయ్ హోటల్లో ఏర్పాటు చేసిన ది ఆదోని హోటల్ అసోసియేషన్ సమావేశం పట్టణ అధ్యక్షులు కే.మాధవస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కర్నూలు జిల్లా హోటల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొండయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి టి.వీరేష్ మాట్లాడుతూ కరోనా సమయంలో లాక్ డౌన్ అనంతరం రాష్ట్రంలోని హోటల్ నిర్వాహకులు అనేక

ఇబ్బందులను ఎదుర్కొని హోటళ్ల నిర్వహణ చేపట్టారు. లాక్ డౌన్ సమయంలో జరిగిన నష్టాలను భరించలేక కొందరు తమ పూర్వీకుల నుండి వచ్చిన హోటళ్లను కూడా వదులుకొన్నారు. మరి కొంతమంది ప్రత్యామ్నయం లేక అనుభవమున్న రంగాన్ని వదులుకోలేక అప్పు సప్పుచేసి హోటళ్లను నిర్వహిస్తుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అన్న చందంగా ఈనెల రెండో తేదీ నుండి ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ పై 350 రూపాయలు పెంచిందని ఆందోళన వ్యక్తం చేశారు. . ఈ సమావేశంలో హోటల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, ఆదోని హోటల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కే.బి. రాజుస్వామి, ఎమ్మిగనూరు హోటల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాముడు, సాయిరాం, మంజునాథ్ ఎన్.కే. సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-సి.బెళగల్. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం 20వ జయంతి వార్షికోత్సవమునకు మరియు తుంగభద్ర రైతు ఉత్పత్తిదారుల సంఘమునకు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రైతులతో మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లీ ప్రోత్సహించి పురుగుమందులు అలాగే ఎరువులు లేకుండా పంటలను సాగు చేయాలని ఆయన అన్నారు. అలా ప్రకృతి వ్యవ సాయాన్ని ప్రోత్సహించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను సాధించి మంచి ఆదాయాన్ని పొందవచ్చు అని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఉత్పత్తిదారుల సంఘం రైతులు పాల్గొని 20వ వార్షికోత్సవ జయంతిని నిర్వహించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాలను ఆయన సందర్శించి రైతు భరోసా కేంద్రంలో పనిచేసే ఉద్యోగులు రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు తగు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

మంచి మనసున్న చోట మార్గం ఉంటుంది

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : ఆస్తిపాస్తులు కూడా పెట్టడం మనుషులకు సహజమేనని, ఎంత సంపాదించామన్నది కాకుండా ఎంతమంది నిరుపేదలకు సహాయం చేశామన్నదే మంచి మనసున్న మార్గమని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ అన్నారు. పట్టణంలోని సత్యనారాయణ పేటలో గత మూడు రోజుల క్రితం తల్లిదండ్రులు లేని నిరుపేద కుటుంబానికి చెందిన వీరేష్ పూరి గుడిసె అగ్నికి హాహుతి కావడంతో ఇచ్చిన మాట ప్రకారం రూ,,5000, ఎరుకలి సిద్ధప్ప కోడలు అనారోగ్యానికి గురై ఆర్థిక స్థితిగతులతో సతమతమవుతుందని తెలుసుకొని రూ,,2000 సొంత నిధులను ఆర్థిక సహాయంగా శనివారం బాధితులకు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణ పథకం లో అందించే నూతన నిండి నిర్మాణానికి పూరి గుడిసె దగ్ధమైన బాధితులకి మంజూరు చేసి నూతన గృహ నిర్మాణాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ప్రజలు గమనిస్తున్న పాలక పక్షాలు పథకాలకు పేర్ల మార్పిడితో ప్రజలను తప్పుదోవ పట్టించడం సర్వసాధారణమైపోయిందని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మహాదేవ, విజయకుమార్,ఇంతియాజ్, ఆంజనేయులు,మునిస్వామి, అంజి,సిద్ధప్ప ఉన్నారు.

కార్యకర్తలకు అండగా జనసేన

విశాలాంధ్ర-ఆస్పరి : కార్యకర్తల అండగా ఉండటంతో పాటు సంక్షేమం కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పాటు పడుతున్నారని జనసేన పార్టీ మండల నాయకులు అరవింద్ కుమార్ అన్నారు.శనివారం మండల పరిధిలోని చిరుమాన్ దొడ్డి గ్రామంలో బోయ బాల మద్దిలేటి అనే యువకుడు శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బోయ బాల మద్దిలేటి కుటుంబానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప ఆదేశాల మేరకు 15వేలు మృతుడి తండ్రికి

నగదును జనసేన నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం ఆదోని,తంతఎమ్మిగనూరు ప్రధానరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగిన బోయ బాల మద్దిలేటి మరణించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు కార్యకర్తలంటే ఇప్పటి వరకు రాజకీయంగా ఉపయోగించుకోవడం వరకే పరిమితం అయ్యేవారని, జనసేన మాత్రం వారిని ఆపదలో ఉంటే ఆదుకునే ఆలోచన చేసిందన్నారు. కార్యకర్తలకు భరోసా కల్పించడం, వారి కుటుంబాల్లో మనో ధైర్యం నింపేందుకు ఆర్థిక సాయం చేయాలనే ఆలోచన చేసిన పవన్ కళ్యాణ్ మనసు గొప్పదని కొనియాడారు. ప్రమాదవశాత్తు క్రియాశీలక కార్యకర్తకు జరగరానిది జరిగితే, పార్టీ నుంచి వారి కుటుంబానికి ఆపన్న హస్తం కింద 5 లక్షల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బడేసాహెబ్, రంజిత్ కుమార్, వినోద్, వీరేష్, మనోజ్ పాల్గొన్నారు.